ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

- **వపపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**

పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంఈవో

వనపర్తి టౌన్, మార్చి 20 : విద్యార్థులు ఉదయం 8.30 గంటలలోపే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం ప్రారంభంకానున్న పదో తరగతి పరీక్షలకు విద్యాశాఖ కార్యదర్శి యోగితరాణా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని కలెక్టర్ సూచించారు. హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలని, మొబైల్ , స్మార్ట్ వాచీలు తీసుకెళ్లరాదని, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో సహా అన్నిరకాలా సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో 36 కేంద్రాల్లో మొత్తం 6,853 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 36మంది సీఎస్‌లు, 36మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లతో పాటు 400 మందికిపైగా ఇన్విజిలేటర్లను నియమించడం జరిగిందని చెప్పారు. పరీక్ష జరిగే సమయం వరకు అన్నిజిరాక్స్ కేంద్రాలను మూసి వుంచాలన్నారు. ఈ సందర్భంగా అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

బుద్ధారంలో యూనియన్ బ్యాంకు ఏర్పాటు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎల్‌డీఎం కిషోర్‌పాండే

వనపర్తి,మార్చి 20: గోపాల్‌పేట మండలం బుద్ధారంలో యూనియన్ బ్యాంకు ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకు గ్రామంలోని భవనాలను పరిశీలించిన అధికారులు త్వరలోనే బ్రాంచీని గ్రామంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామపెద్దలు అచ్యుత రామారావు ఆధ్వర్యంలో గ్రామ మహిళా అభివృద్ధి సంఘం భవనంలో గ్రామస్తులతో ఎల్‌డీఎం కిషోర్‌పాండే, సాయికుమార్‌లు సమావేశం నిర్వహించారు. బ్యాంకును ఏర్పాటు చేయడం వల్ల సమీపంలోని 8 పంచాయతీల ప్రజలకు వసతి కలుగుతుందని అచ్యుత రామారావు చెప్పారు. గతంలో నుంచి బ్యాంకు ఏర్పాటుకు యూనియన్ బ్యాంకు మాజీ డీజీఎం చిరంజీవులు ప్రయత్నం చేశారని, ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో బ్యాంకు ఏర్పాటు అవుతుందని రామారావు చెప్పారు. బుద్ధారం తోపాటు అల్లీపురం, శాయిన్‌పల్లి, మమ్మాయిపల్లి, వెంకటాపూర్, చెన్నూరు, పాటిగడ్డ తండా, లక్ష్మీతండా గ్రామాలకు వసతిగా ఉంటుందని చెప్పారు. రుణాలుపొంది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులకు అచ్యుతా రామారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

‘పది’ పరీక్షలకు సర్వం సిద్ధం

- **నేటి నుంచి ప్రారంభం**
- **గద్వాల జిల్లా వ్యాప్తంగా 40 పరీక్షా కేంద్రాలు**
- **హాజరు కానున్న 7,717 మంది విద్యార్థులు**

మల్దకల్ పరీక్షా కేంద్రంలో హాల్‌టికెట్ నెంబర్లు వేస్తున్న అధికారులు

గద్వాల టౌన్, మార్చి 20 : పాఠశాల స్థాయిలో కీలకమైన పదోతరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ నెల 21వ తేదీ నుంచి వచ్చేనెల 4వ తేదీవరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అందుకు తగ్గ ఏర్పాట్లన్నీ విద్యాశాఖ అధికారులు పూర్తిచేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులను పూర్తి పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు సబ్జెక్టు పరంగా ఏవైనా అనుమానం వస్తే వాటిని నివృత్తి చేస్తూ విద్యార్థులకు మానోధైర్యానిస్తున్నారు. రాష్ట్రంలో జోగుళాంబ గద్వాల జిల్లాను పది ఫలితాల్లో మొదటిస్థానంలో నిలిపేలక్ష్యంతో జిల్లా విద్యాశాఖ కృషి చేస్తుంది.

7,717మంది విద్యార్థులు..

జిల్లాలో జెడ్పీ పాఠశాలలు 86, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 7, రెసిడెన్షియల్ 14, కేజీబీవీ 12, ఎయిడెడ్ 3, ప్రయివేట్ పాఠశాలలు 62 ఉన్నాయి. మొత్తం 184 పాఠశాలున్నాయి. అందులో బాలురు 3,851, బాలికలు 3,866 మంది విద్యార్థులు ఉన్నారు. కాగా ప్రైవేట్ 117మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. రెగ్యులర్, ప్రైవేట్ కలిపి 7,717 మంది పరీక్షలు రాయనున్నారు.

ప్రత్యేక అధికారుల నియామకం..

పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 40 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 8మంది సీ సెంటర్స్ కస్టోడియన్ ఆఫీసర్లు, 18మంది స్టోరేజ్ పాయింట్ కస్టోడియన్స్ నాలుగు రూట్ అధికారులను ఏర్పాటు చేశారు. 9 మంది సెంటర్ కస్టోడియన్స్‌ను నియమించారు. ముగ్గురు అడిషనల్ డీవోలు, మూడు బృందాల ఫ్లయింగ్‌స్క్వాడ్‌ను, 40మంది చీఫ్ సూపరింటెండెంట్‌ను, 40మంది డిపార్ట్‌మెంట్, 40సిట్టింగ్‌స్క్వాడ్స్ 400 మంది ఇన్విజిలేటర్స్‌ను నియమించారు.

అన్ని వసతులు ఏర్పాటు..

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులను విద్యాశాఖ కల్పిస్తుంది. ప్రతికేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేపట్టారు. పరీక్షల సమయంలో విద్యార్థులు అనారోగ్యానికి గురైతే వెంటనే చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపనున్నారు.

పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్

జిల్లాలో పదోతరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ సంతోష్ తెలిపారు. జిల్లాలో శుక్రవారం నుంచి ఏప్రిల్ 4పతేదీ వరకు ఉదయం 9:30 మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహిస్తారన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధిస్తాం : డీఈవో

పది పరీక్షల్లో ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం ఉంది. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి. పరీక్షలకు అవసరమయ్యే వస్తువులను తప్పకవెంట తీసుకెళ్లాలి. పరీక్షల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. పరీక్షల నిర్వహణకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకుపోతాం. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తేవాలి.

ఆలయంలో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

అలంపూర్ క్షేత్రంలో సింగిరెడ్డి

అలంపూర్,మార్చి 20 : అలంపూర్ క్షేత్రంలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను గురువారం మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయాధికారులు, అర్చకులతో కలిసి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఉభయ ఆలయాల్లో వారు ప్రత్యేక పూజలు చేసి మహా మంగళహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారివెంట పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకట్రామయ్యశెట్టి, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

పది విద్యార్థులకు ఎగ్జామ్స్‌కిట్ వితరణ

పాన్‌గల్, మార్చి 20 : మండల కేంద్రంలోని పదోతరగతి విద్యార్థులకు గురువారం విజ్ఞానదర్శిని రాష్ట్రనాయకులు బొల్లి ఆదాంరాజ్, ఏపీ, తెలంగాణ రాష్ట్ర పేరేంట్స్ అసోసియేషన్ సభ్యులు క్రాంతికుమార్ ఎగ్జామ్స్‌కిట్ వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, విజ్ఞానదర్శిని నాయకులు ప్రశాంత్, సంగమయ్య పాల్గొన్నారు.

పాలిసెట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల, మార్చి 20 : పాలీసెట్ 2025కు ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాల సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల(గోన్‌పాడ్)ప్రిన్సిపాల్ రామ్మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాయడానికి ఈ విద్యాసంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. డిప్లమో ఇన్ ఇంజనీరింగ్ (సివిల్,మెకానికల్,ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్స్,కంప్యూటర్‌సైన్స్ మొదలగు కోర్సులు,అగ్రికల్చర్, హార్టికల్చర్, ఎనిమల్ హ స్బెండరీ, ఫిషరిస్ కోర్సులు ఉన్నాయన్నారు. దరఖాస్తు చే సుకునే వారు నేటి నుంచి ఏప్రిల్ 19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తు రుసుం ఎస్సీ,ఎస్టీలకు రూ. 250,ఇతరులకు రూ.500,ఆలస్య రుసుం రూ.100తో ఏప్రిల్ 21 వరకు రూ.300తో 23వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పరీక్ష మే13న ఉంటుందని తెలిపారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

అయిజ రూరల్, మార్చి 20 : ఉపాధిహామీ పనుల్లో కొలతల ప్రకారం పనులు చేస్తే తగిన కూలీ వస్తుందని ఎంపీడీవో వెంకటయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి కూలీలకు పలు సలహాలు సూచనలు చేశారు.

సూచనలు పాటిస్తే టీబీ మాయం

అమరచింత, మార్చి 20 : టీబీ పేషెంట్లు క్రమం తప్పకుండా మందులను వాడుతూ వైద్యుల సూచనలు పాటిస్తే ఆరునెలల్లో వ్యాధి మాయమవుతుందని తిప్పు డంపల్లి ప్రాథమిక దవాఖాన మెడికల్ ఆఫీసర్ ఫయాజ్, వైద్యులు రూపశ్రీ, నికిత పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ దవాఖానలో 30 టీబీ పేషెంట్లకు మాజీఅడ్వకేట్ జనరల్ దేశాయ్ ప్రకాశ్‌రెడ్డి న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు నిసార్, హెల్త్‌సూపర్‌వైజర్ సురేందర్‌గౌడ్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు శ్యాం, సింగిల్‌విండో మాజీ డైరక్టర్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మల్దకల్, మార్చి 20 : మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో డీపీవో ఆదేశాల మేరకు వేసవికాలం దృష్ట్యా ప్రజలకు తాగునీటిసౌకర్యం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో పాతబస్టాండ్ ప్రాంతంలో ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, తాసీల్దార్ సాజిదాబేగం కలిసి చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీవో సుజాత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి గడువుపెంపు

గద్వాల రూరల్, మార్చి 20 : ఎస్సీ విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం అందించే అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం దరఖాస్తు తేదీని పొడిగించినట్లు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని సరోజ ఓ ప్రకటనలో తెలిపారు. ఉన్నత చదువులకు ఆర్థికసాయం అందించేందుకు టోఫెల్, జీఆర్ఈ (గ్రీ), జీమ్యాట్, ఐఈఎల్‌టీఎస్‌లో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. సింగపూర్, న్యూజిలాండ్, యూకే, యూఎస్ఏ, కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్ దేశాల్లో ఉన్నత విశ్వవిద్యాలయాల్లో చదివేందుకు మే19 వరకు సంబంధిత వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటనలో తెలిపారు.

మార్చి నెలాఖరులోగా లైవ్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

అలంపూర్,మార్చి 20 : ప్రభుత్వ ఉద్యోగం చేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు ఈ నెలాఖరులోగా లైవ్ సర్టిఫికెట్లు ఎన్టీవో కార్యాలయంలో అందజేయాలని తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సదానందమూర్తి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మీసేవలో తీసిన ఆన్‌లైన్ సర్టిఫికెట్ సబ్‌ట్రెజరీ కార్యాలయంలో అందజేయాలన్నారు. కావున విశ్రాంత ఉద్యోగులు సర్టిఫికెట్లు అందజేసి పింఛన్ పొందాలని సంఘం నాయకులు మద్దిలేటి, కేశవచారి కోరారు.

న్యూడ్‌కాల్స్ నేరస్తులు ఏమయ్యారు..

గద్వాల అర్బన్, మార్చి 20 : గత కొంత కాలం క్రితం న్యూడ్‌కాల్స్ నేరంలో మహిళల జీవితాలతో అటలాడుకున్న వారు నేడు దొరబాబులా తిరుగుతున్నారని పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎక్బాల్ గురువారం ఓ ప్రకటనలో విమర్శించారు. ఈ క్రమంలో ఆయన తెలియజేస్తూ మహిళల జీవితాలతో ఆటాడుకున్న వారు ప్రస్తుత అధికారపార్టీలో ఉంటూ దర్జాగా తిరుగుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మహిళలను వేధించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిధులు సరిపడా కేటాయించలేదు

వనపర్తి టౌన్, మార్చి 20 : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన నిధులు సంక్షేమ పథకాలకు సరిపడా కేటాయించలేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. గతంలో ఉన్న ప్రభుత్వ బడ్జెట్‌కు ఈ ప్రభుత్వ బడ్జెట్‌కు ఏమి తేడా లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి ఎన్నికల మేనిఫెస్టోలో రూ.12లక్షలు ప్రకటించారని విమర్శించారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, ఆంజనేయులు, ఎండీడి జబ్బార్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి అన్యాయం

బడ్జెట్ ప్రతులతో పీజీ కళాశాలలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

- **బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్**

గద్వాల, మార్చి 20 : బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్రమైనా అన్యాయం రేవంత్‌రెడ్డి సర్కార్ చేసిందని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆరోపించారు. విద్యారంగానికి అన్యాయాన్ని చేయడాన్ని బడ్జెట్ పత్రాలతో పీజీ కళాశాలలో విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో విద్యను రేవంత్ సర్కారు పాతాళానికి తొక్కి వేస్తుందన్నారు అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో కేవలం 7.53శాతం అనగార రూ.23,108 కోట్లు విద్యారంగానికి కేటాయించడం పట్ల విద్యపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుందన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో విద్యార్థులకు రూ.8వేల కోట్లు బకాయిలు రావాల్సి ఉందన్నారు.ఈ బడ్జెట్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సరిపోదన్నారు.హామీలు గంపెడు ఇచ్చి బడ్జెట్ మాత్రం అరకొర కేటాయించారన్నారు.ప్రతి విద్యార్థికి రూ.5లక్షల విద్యాభరోసా కార్డుకు బడ్జెట్‌లో సున్నా కేటాయింపులు చేశారన్నారు.ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఊసేలేదన్నారు గతంలో మండలానికి ఒకటి ఇస్తామని చెప్పి ప్రస్తుతం నియోజకవర్గానికి ఒకటి ఇస్తామని అనడం,దానికి బడ్జెట్ కేటాయించకపోవడం దారుణమన్నారు.హామీల అమలులో ఘోరమైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే తనపదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, సందేశ్, మాధవ్, నరేంద్ర, పవన్, హరికృష్ణ, రాజు, రమేశ్, నాగరాజు, జోయెల్, మహేశ్ బన్సు తదితరులు పాల్గొన్నారు.

నమూనా గృహ నిర్మాణానికి భూమిపూజ

- **ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

మదనాపురం, మార్చి 20 : రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో నిర్మించనున్న ఇందిరమ్మ నమూనా గృహ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. దంతనూరులో నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేశారు. మాజీప్రధాని మన్మోహన్ సింగ్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పునరావాస కేంద్రంలో ఇళ్లపట్టాల పంపిణీ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

రేవల్లి, మార్చి 20 : పథకాలన్నీ ప్రజలందరికీ చేరేలాగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం బండరావిపాకుల గ్రామంలో విద్యుత్ దీపాల ప్రారంభోత్సవం, దవాఖాన భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కొంకలపల్లి, బండరావిపాకుల నిర్వాసితులకు న్యాయం చేస్తానన్నారు. కొంకలపల్లిలో పట్టా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

హమాలీలకు ఇన్సూరెన్స్ వర్తింప చేయాలి

కొత్తకోట, మార్చి 20 : హమాలి పని చేస్తున్న కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా ఉ పాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ అన్నారు. గురువారం సంఘం వారితో కలిసి అనంతరం మాట్లాడారు. ప్రభుత్వం ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కురుమన్న, కోశాధికారి కురుమయ్య, పాల్గొన్నారు

ప్లాట్ల విక్రయం పేరుతో మోసం

పెబ్బేరు, మార్చి 20 : పెబ్బేరు మున్సిపాలిటీలోని భగత్‌సింగ్‌నగర్ వెంచర్‌లో ఓ ప్లాటు విక్రయం పేరుతో మోసం జరిగిందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాదరెడ్డి గురువారం తెలిపారు. గొనెల ఎల్లయ్య అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి నుంచి బాలమణెమ్మ అనే మహిళ కొనుగోలు చేసిన ప్లాటును తమకు రూ.5లక్షలకు విక్రయించారని గద్వాలకు చెందిన కల్యాణ్‌కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారన్నారు. ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేయగా ఆ ప్లాటు పదిశాతం మున్సిపాలిటీ స్థలందని, అనుమతి ఇవ్వబోమని అధికారులు స్పష్టం చేశారని ఎస్సై చెప్పారు. తమకు విక్రయించిన బాలమణెమ్మ భర్త రాజును, గొనెలఎల్లయ్యను ప్రశ్నించగా వారు బెదిరిస్తున్నారని, ఈ మే రకు చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కారు, లారీ ఢీ.. ఒకరు మృతి ముగ్గురికి గాయాలు

అలంపూర్ చౌరస్తా, మార్చి 20 : జాతీయ రహదారిపై కారు, లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా ముగ్గురికి గాయాలైన ఘటన గురువారం అలంపూర్ చౌరస్తా సమీపంలో చోటుచేసుకున్నది. ఎస్సై మహేశ్ కథనం ప్రకారం.. హైదరాబాద్‌లోని ఇందిరానగర్ కాలనీ బొడుప్పల్‌కు చెందిన లక్ష్మీనారాయణ, తల్లి మహాలక్ష్మి, తండ్రి నరస్సయ్య, డ్రైవర్ ప్రవీణ్ నలుగురు కలిసి కడపకు వెళ్లారు. 44వ జాతీయ రహదారిపై ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తా సమీపంలో రైల్వేబ్రిడ్జి దగ్గర వెళ్తుండగా, ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనకాల వస్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు నడుపుతున్న ప్రవీణ్ బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడని మిగతా ముగ్గురికి గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో కర్నూల్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

కుక్కల దాడిలో 30 గొర్రెపిల్లలు మృతి

అయిజ రూరల్, మార్చి 20 : కుక్కల దాడిలో 30 గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన తూంకుంటలో గురువారం చోటు చేసుకున్నది. గ్రామస్తులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. దొడ్ల గోపాల్ రోజు మాదిరిగానే 40గొర్రె పిల్లలను పొలంవద్ద దొడ్డిలో గొర్రెల మేపునకు వెళ్లాడు. తిరిగి సాయంత్రం వచ్చి గొర్రె పిల్లలను ఉంచిన దొడ్డి వద్దకు వెళ్లాడు. అప్పటికే కుక్కలు గొర్రె పిల్లలపై దాడి చేశాయి. యజమాని విషయం గ్రామస్తులకు తెలుపడంతో.. హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి కుక్కలను బయటకు తరిమికొట్టారు. అప్పటికే గొర్రె పిల్లలు మృతి చెంది ఉన్నాయని తెలిపారు. సుమారు రూ.2 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందన్నారు.

మొబైల్ ఫోన్లు రికవరీ

అలంపూర్ చౌరస్తా, మార్చి 20 : ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గతంలో మొబైల్‌ఫోన్లు పోగుట్టుకున్న బాధితులకు అందించామని ఎస్సై మహేశ్ అన్నారు. గురువారం ఉండవల్లిలో పోలీస్‌స్టేషన్‌లో సెల్‌ఫోన్లు పోగుట్టుకున్న బాధితులకు ఫిర్యాదు చేశారు. టెక్నాలజి ద్వారా పోయిన ఫోన్లను బ్లాక్‌చేసి వారి ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించామన్నారు. కార్యక్రమంలో కుమార్, హుస్సేన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

వనపర్తి టౌన్, మార్చి 20 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రఘునందన్ మా ట్లాడారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి దాంసింగ్, అధ్యాపకులు రామకృష్ణ మూర్తి, యాదగిరిగౌడ్, వెంకటస్వామి, కిరణ్‌సింగ్ ఉన్నారు.

పోలీసుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, చిత్రంలో ఎమ్మెల్యే, ఎస్పీ

- **వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి టౌన్, మార్చి 20 : శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని, కావున పోలీసులు తమఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ మలక్‌పేట, జిల్లా వైద్యారోగ్యశాఖ సహకారంతో పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచితవైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఎస్పీ గిరిధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్‌సురభితో పాటు ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై రిబ్బన్‌కట్ చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వీరితో పాటు రాష్ట్ర బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అపర్ణ, ఐఎంఏ అధ్యక్షులు బాలు, యశోద ఆసుపత్రి జనరల్ సర్జన్ సింధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసులది కీలకపాత్రఅని, కాబట్టి పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసులు 24గంటలు అందుబాటులో ఉండి శ్రమిస్తారని, వారికి ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమని చెప్పారు. ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్ణయాలను అమలు పరచడంలో పోలీసులు కీలకంగా వ్యవహరిస్తున్నారని, పోలీసులు ఐరన్ హ్యాండ్ ఆఫ్ ద స్టేట్ అని పేర్కొన్నారు. ఏఆర్ విభాగానికి సంబంధించిన హెడ్ క్వార్టర్ నిర్మాణానికి అడిగినవెంటనే రూ.10లక్షలు మంజూరు చేశారని, అదేవిధంగా డీఎస్పీ భవనానికి కూడా సహకారం అందించారని తెలిపారు. అనంతరం వైద్యులను పోలీస్‌శాఖ తరపున శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి, సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీసు శాఖ సిబ్బంది, వైద్యులు పాల్గొన్నారు.

నల్లచెరువు ట్యాంక్‌బండ్‌ని సుందరంగా తీర్చిదిద్దాలి

వనపర్తి టౌన్, మార్చి 20 : వనపర్తి పట్టణ ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా నల్లచెరువు ట్యాంక్‌బండ్‌ని సుందరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. గురువారం జిల్లాకేంద్రంలో నల్లచెరువు ట్యాంక్‌బండ్‌పై వనపర్తి మున్సిపాలిటీ ద్వారా నిర్మిస్తున్న ఓపెన్‌జిమ్ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నల్లచెరువు ట్యాంక్‌బండ్‌ని పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కట్టకు ఇరువైపులా అందమైన ఆర్చ్ నిర్మించాలని, భారీ వాహనాలు వెళ్లకుండా గేట్ ఏర్పాటు చేయాలని సూచించారు.

వసతి గృహ భవనం సందర్శన..

రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వెనుకవైపు ఉన్న వసతి గృహ పునరుద్ధరణ పనులను